## సేవాలాల్ జయంతిలో ఎమ్మెల్యే పోచారం

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 27 : పట్టణంలోని మీనా గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళ వారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగ్‌భండార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పోచారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, ఆలిండియా బంజారా సేవాసమితి అధ్యక్షుడు బద్యానాయక్, బాన్సువాడ తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో బషీరుద్దీన్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థుల ఎంపిక

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 27 : మండలంలోని హన్మాజీపేట్ గ్రామ సన్‌రైజ్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మంగళవారం తెలిపారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టులో మనోరిత, శృతి, రుషీల్, అవంతిక, సిద్ధార్థ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి టెస్ట్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఉత్తమ ప్రతి భ కనబరిచిన విద్యార్థులను అధ్యాపకులతో కలిసి ఆయన అభినందించారు. అధ్యాపకులు సంతోష్, నాగరాజు, సుగు ణ, విమల తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 6న ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

కామారెడ్డి, ఫిబ్రవరి 27 : వచ్చే విద్యా సంవత్సరం 2024-25లో బోయిన పల్లిలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుంచి 11 సంవత్సరాలలోపు విద్యార్థులు అర్హులని తెలిపారు. జిల్లా స్థాయిలో మార్చి 6న ఇందిరాగాంధీ స్టేడియంలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిసారు. ఎంపికైన వారు మార్చి 21న హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించే ఎంపిక పరీక్షలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు మార్చి 6న జిల్లా స్థాయిలో నిర్వహించే ఎంపిక పరీక్షకు వయస్సు, స్టడీ సర్టిఫికెట్, కుల, జనన ధృవీకరణ, 4వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్టు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన సంక్షేమాధికాని సంప్రదించాలని సూచించారు.

### డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష, జరిమానా

భిక్కనూరు, ఫిబ్రవరి 27 : మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దోమకొండ మండలానికి చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడినట్లు తెలిపారు. కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి ఎదుట హాజరుపరచగా రెండు రోజుల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు తెలిపారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, ఫిబ్రవరి 27 : ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్త బస్టాండ్ నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన 2కే రన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకులు కల్పిస్తున్న వివిధ పొదుపు పథకాలు, చక్రవడ్డీ, రుణ సౌకర్యాలు,బ్యాంకు సేవలు,డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్‌సుదీర్, జాయింట్ మండల్ లెవెల్ కమిటీ కన్వీనర్ రవి కుమార్, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్వర్లు, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, డీసీసీబీ, ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

2కే రన్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

కామారెడ్డి, ఫిబ్రవరి 27 : జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డులో ఉన్న లేబర్ అడ్డా వద్ద సోమవారం గుర్తు తెలియని వ్యక్తి కదలలేని స్థితిలో పడి ఉండగా 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచామని, భిక్షాటన చేస్తున్నట్లు తెలిసిందని అన్నారు.

## ఘనంగా రేణుకాదేవి కల్యాణం

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

భిక్కనూరు, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని రేణుకాదేవి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ప్రధాన వీధుల్లో ఊరేగించారు. అనంతరం రేణుకాదేవి, జమదగ్ని కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషిస్తే చర్యలు

మాచారెడ్డి, ఫిబ్రవరి 27 : ఎస్సీ, ఎస్టీలను కులం పేరుతో దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. సోమారిపేట గ్రామాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించారు. పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

మాచారెడ్డి/నిజాంసాగర్/బిచ్కుంద/ మద్నూర్, ఫిబ్రవరి 27: మాచారెడ్డి మండలంలోని గజ్యా నాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. రూ.పది లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డులు నిర్మిస్తున్నామని తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నౌసీలాల్, సీనియర్ నాయకుడు అలీఖాన్, గ్రామాధ్యక్షుడు బన్సీనాయక్, ఫేరోజ్ ఖాన్, రాజు, రహీంఖాన్, ప్రకాశ్, భాస్కర్, సంజునాయక్ పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్‌లోని బుడగ జంగాల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ రూ.నాలుగు లక్షల నిధులను మంజూరు చేశారు. పనులను సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీతోపాటు టీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దఫేదార్ విజయ్, మహేందర్, ఇఫ్తాకర్, నారాయణరెడ్డి, మైత్రి సాయాగౌడ్, బండి శీను, భూమయ్య, పుట్ల కిష్టయ్య, సాయిలు, సాయిబాబా, పోచయ్య, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద మండలంలోని మాన్యపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.ఐదు లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను పుల్కల్ సొసైటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. పనులను నాణ్యతతో త్వరగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగ్‌నాథ్, శాంతాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి భాస్కర్, గ్రామ కార్యదర్శి మనోజ్‌కుమార్ తోపాటు గ్రామస్తులు నారాయణ, పీరయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మద్నూర్ మండలంలోని పెద్దతడ్గూర్ గ్రామంలో రూ.ఐదు లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ఈరన్న, నాగ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనుల పరిశీలన

రాజంపేట్, ఫిబ్రవరి 27 : మండలంలోని షేర్ శంకర్ తండా, ఎల్లారెడ్డి పల్లి తండా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు, నర్సరీలను ఎంపీడీవో రాజేశం మంగళవారం పరిశీలించారు. వంద శాతం మొక్కలు పెరిగేలా చూసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత పెరగడంతో ఉదయం 8, సాయంత్రం 6 గంటల తర్వాత నీటిని పట్టాలని సూచించారు. కార్యక్రమంలో టీఏ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాల్లో

## రాజకీయం తగదు

ఆలిండియా బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్

మాట్లాడుతున్న బంజారా నాయకులు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 27 : ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాజకీయం చేయడం తగదని ఆలిండియా బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్ అన్నారు. బాన్సువాడలోని మీనా గార్డెన్స్‌లో మంగళవారం ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు ఆహ్వానించి అగౌరపరిచారని అసహనం వ్యక్తం చేశారు. అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో కొందరు కాంగ్రెస్ నాయకులు ఇతర నాయకులను అగౌరపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని అగౌరవపరచడం మంచి పద్ధతి కాదని అన్నారు. అందుకే బంజారా నాయకులం అసహనం వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని బహిష్కరించామని తెలిపారు. కొందరు కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడడం మర్యాదకాదని హితవు పలికారు. సమావేశంలో బంజార నాయకులు సంగ్రాం నాయక్, విఠల్, కిషన్ నాయక్, గోప్యా నాయక్, ప్రతాప్, బలరాం, పీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### నస్రుల్లాబాద్‌లో 'పల్లెకు పోదాం పదండి'

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు పల్లెకు పోదాం పదండి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిలు, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 27 : పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో అగస్త్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా సైన్స్ ఫెయిర్‌లో వివిధ పాఠశాలల నుంచి 50 ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం మెమెంటోలు, ప్రశంసాప్రతాలను బాన్సువాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంజిరెడ్డి అందజేశారు. అగస్త్యా ఫౌండేషన్ సభ్యులు సంగమేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు

## విడుదలయ్యేలా చూస్తా..

మాజీ సర్పంచులతో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నిజాంసాగర్, ఫిబ్రవరి 27: బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులతో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే జుక్కల్ మండల కేంద్రంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నియోజకవర్గంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. తాము గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాజీ సర్పంచులు హన్మంత్‌షిండే దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ బిల్లులు విడుదల అయ్యేలా చూస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీలూపటేల్, మాధవ్‌రావుదేశాయ్, బొల్లి గంగాధర్‌తోపాటు మాజీ సర్పంచులు కపిల్ పాటిల్, కిషన్ పవార్ పాల్గొన్నారు.

***అభివృద్ధి పనులను పరిశీలించిన షిండే..***

బిచ్కుంద, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని సద్గురు బస్వలింగప్ప స్వామి సంస్థాన మఠం ఆధ్వర్యంలో శ్రీ కాశీవిశ్వనాథ స్వామి దేవాలయ ఆవరణలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మంగళవారం పరిశీలించారు. దేవాలయ ఆవరణలోని అన్నపూర్ణదేవి మందిరంలో గణపతి, అన్నపూర్ణాదేవి, నవగ్రహ, ధ్వజ స్తంభం, శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు మంగళవారం నుంచి గురువారం వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదానం ఉంటుందని సోమాయప్ప స్వామి తెలిపారు. మంగళవారం నిర్వహించిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉత్సవాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చార్ రాజు, నాయకులు బస్వరాజ్ పటేల్, సంతోష్ అప్పా, రాంచందర్, మేదరి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ రెడీ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

బిచ్కుంద, ఫిబ్రవరి 27: జాబ్ రెడీ స్కిల్స్‌పై బిచ్కుందలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ(అటానమస్)లో తృతీయ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ప్రోమైండ్స్ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వక్త గంగాధర్ ఉద్యోగ సాధన నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

### ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 27: ఎల్లారెడ్డిలో నేటి నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షల కోసం ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మోడల్ స్కూల్‌లో సెంటర్లను ఏర్పాటుచేశారు. సీఎస్, డీవోలుగా హేమచందర్, సాయిబాబా, స్వప్న, పద్మ విధులు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు పరీక్ష సమయం కన్నా గంట ముందు సెంటర్‌కు చేరుకోవాలని వారు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో హాల్ టికెట్ నంబర్లను వేసి సిద్ధం చేశారు.

### చెరువు కట్ట బలోపేతం

నిజాంసాగర్, ఫిబ్రవరి 27: మహ్మద్‌నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామ శివారులో పెద్ద గట్టు కుంటలో మంగళవారం ఉపాధి హామీ పనులను చేపట్టారు. ఊట కోసం కుంటను తవ్వి మట్టితో చెరువు కట్టను బలోపేతం చేస్తున్నారు. పనులను టెక్నికల్ అసిస్టెంట్ బాల్‌సింగ్ పరిశీలించారు. కొలతలను తీసుకొని కూలీల హాజరు తనిఖీ చేశారు. ఆయనవెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాములు తదితరులు ఉన్నారు.

### కాలభైరవుడిని దర్శించుకున్న న్యాయవాదులు

రామారెడ్డి, ఫిబ్రవరి 27: మండలంలోని కాలభైవర స్వామిని హైకోర్టు న్యాయవాదులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ప్రభు రాంచంద్రం వారిని సన్మానించి స్వామివారి చిత్ర పటాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు అంబాయి దేవీదాస్, పార్టీ జిల్లా సభ్యుడు పందుల గోపి, రామారెడ్డి మండల క్యాదర్శి పూర్ణచందర్, అమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతి

మద్నూర్, ఫిబ్రవరి 27:మండలకేంద్రంలోని రథంగల్లి నుంచి సంతోషి మాతా ఆలయం వరకు రోడ్డుపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని పలువురు యువకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం రథోత్సవం సందర్భంగా ఊరేగింపు సమయంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతిపత్రంలో కోరారు.

### రాచ్చేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

డోంగ్లీ, ఫిబ్రవరి 27: మండలంలోని ఎన్‌బురా గ్రామ శివారులో ఉన్న గల్లా రాచ్చేశ్వర ఆలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాచ్చేశ్వరుడికి అన్నంతో అలంకరించారు. అన్నపూజ చేస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ ఆలయం మహారాష్ట్ర, కర్ణాటకకు సరిహద్దుల్లో ఉండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.

***రేణుకమాత ఆలయంలో..***

నిజాంసాగర్, ఫిబ్రవరి 27: మహ్మద్‌నగర్‌లోని శ్రీ రేణుక మాతా ఆలయంలో మంగళవారం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని గౌడ సంఘం సభ్యులు తెలిపారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 27: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరియల్ అధికారి, రోడ్డు భవనాల శాఖ డీఈఈ నారాయణ మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉన్న పోలింగ్ కేంద్రం నంబర్246తో పాటు మరికొన్ని కేంద్రాలను పరిశీలించి వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఎల్వో రేఖ, ఏఎస్సై విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, గోపాల్ తదితరులు ఉన్నారు.

### పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

పిట్లం, ఫిబ్రవరి 27: మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని డీఎల్పీవో నాగరాజు అన్నారు. ఆయన మంగళవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయనవెంట ఎంపీవో బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏపీవో శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

నిజాంసాగర్, ఫిబ్రవరి 27: సమయపాలన పాటిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి సూచించారు. మహ్మద్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన సెక్టార్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మెనూ ప్రకారం గర్భిణులు,బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. రికార్డుల నిర్వహణ, అన్‌లైన్ నమోదు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

సదాశివనగర్, ఫిబ్రవరి 27: యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దని ఐఎస్ఆర్డీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు అమృత రాజేందర్‌రావు అన్నారు. సదాశివనగర్‌లో మంగళవారం నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా, సామాజిక మాధ్యమాలతో ఎదురవుతున్న సమస్యలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు శోభ, ఏపీఎం రాజిరెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆర్ల విఠల్ రావు, సీసీలు దర్ని ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, అబ్బ లింగం, లత ఆయా గ్రామ సమాఖ్యల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★అంబటి సండియ W/o. శంకర్, నా పాస్‌పోర్ట్ నెం. J1217999 అక్కూర్ గ్రామం, వేల్పూర్ మండలంలో మా అల్లుడు ఇల్లు మారుతుండగా పోయినది. దొరికినవారు సంప్రదించు సెల్: 73866 21742
NTZ-324614

CHANGE OF NAME

★I, SALEEM, R/o. H.No. 3-93/1, Mutapur, Nirmal-504 105, TS. Changed My Name to SHAIK SALEEM, S/o. Samir Husain.
NT-311631

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 9182777590

## తహసీల్దార్ ఎదుట బైండోవర్

గాంధారి, ఫిబ్రవరి 27: పలు కేసుల్లో నిందితులుగా ఉన్న ఐదుగురికి ఎక్సైజ్ అధికారులు మంగళవారం తహసీల్దార్ సతీశ్‌రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు. గంజాయి కేసులో నిందితులుగా ఉన్న మండలంలోని నేరల్‌తండాకు చెందిన దరావత్ రవీందర్, దరావత్ భిచ్యా, దరావత్ మీనాబాయి, బస్సీ జనార్దన్‌తోపాటు నాటు సారా విక్రయంలో నిందితురాలైన బీర్మల్ తండాకు చెందిన మాలోత్ సక్కుబాయిని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు. భవిష్యత్తులో మరోసారి నేరానికి పాల్పడవద్దని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ షాకీర్ అహ్మద్, సిబ్బంది రవీందర్‌రెడ్డి, స్రవంతి, భూపాల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి

కంబాపూర్‌లో పంటను పరిశీలిస్తున్న అధికారిణి

పిట్లం, ఫిబ్రవరి 27: మండలంలోని కంబాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మక్కజొన్న, వరి పంటలను జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు వ